# కర్నూలు | నంద్యాల వార్త

16 డిసెంబర్ , 2024 సోమవారం పేజీలు 4


## వర్చువల్ క్లాస్ రూంకు ఏర్పాట్లు

**: భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, డిసెంబర్ 15,**
**ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ బిల్డింగ్ లో వర్చువల్ క్లాస్ రూమ్ ఏర్పాటును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. ఆదివారం డిఇఓ శామ్యూల్ పాల్ , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రవీంద్ర బాబు తో కలసి కలెక్టర్ వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయం లో పదవతరగతి విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వర్చువల్ క్లాస్ రూం చిన్నదిగా ఉండడంతో విశాలమైన భవనంలో ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో నగరం లోని సంకల్ బాగ్ లో ఉన్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరికీ వర్చువల్ తరగతులు నిర్వహించేందుకు స్టూడియో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా పదవతరగతి విద్యార్థులకు వర్చువల్ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, ప్రతి పాఠశాలకు హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ కల్పించి, విద్యార్థులకు పాఠాలు బోధించడం జరుగు తుందన్నారు. మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన అనంతరం, ఇంకా మెరుగైన వసతులు కలిగిన భవనం కార్పొరేషన్ పరిధిలో ఉంటే రెండు, మూడు రోజుల్లో పరిశీలించి తెలియచేయాలని కలెక్టర్ డీఈఓను, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తుంగభద్ర నదీ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. నదీ తీర ప్రాంతాల పరిశుభ్రత, సుందరీకరణ పై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుకు సూచనలు ఇచ్చారు. అనంతరం హరహరి క్షేత్రం లోని శ్రీదేవి

భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని, శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు సి.చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలెక్టర్ కు స్వాగతం పలికారు.

## ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగజీవి పొట్టి శ్రీరాములు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని, వారి త్యాగం మరువలేనిది అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని మినికాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు..నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి, దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు.. పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు.. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బిసి సంక్షేమ అధికారిణి వెంకట లక్ష్మమ్మ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కలెక్టర్ కార్యాలయం ఏవో విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై.. బీమా భారం..!

- **రైతులపై భారం వేయడంతో రైతుల ఆగ్రహం**
- **గత ప్రభుత్వంలో ఈ-క్రాప్ బుకింగ్ చేసుకుంటే చాలు బీమా వర్తింపు**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం కుంటుపడింది. ఎన్నికల వేళ వ్యవసాయ రంగానికి భరోసా కల్పిస్తామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను గాలికి వదిలేసింది. ఎన్నికల సమయంలో కూటమి నేతలు రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారు.**

**హాలహర్వి, డిసెంబర్15, ప్రభాతవార్త:**

కూటమి అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ పంట కాలం పూర్తికాగా, ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్నారు. ఆరు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటల దిగుబడులకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడి పోతున్నారు. చేసేది లేక వ్యాపారులు అడిగిన ధరలకు పంట దిగుబడులు అమ్మి రైతులు నష్టాలను మూట కట్టుకుంటున్నారు. దీనికి తోడు రబీలో సాగుచేసిన పంటలకు రైతులే బీమా చేయించుకోవాలని, ఆయా పంటలకు నిర్దేశించిన ప్రీమియం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో రైతన్నలు మండి పడుతున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఈ క్రాప్ నమోదు చేయించుకుంటే చాలు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా పంటల బీమా వర్తింపు ఏసి ప్రకృతి విపత్తుల పంటలకు నష్టం జరిగితే రైతుల ముంగిటకే పరిహారం అందించే వారని రైతులు అంటున్నారు.

**– రైతులు వివిధ పంటలకు చెల్లించాల్సిన ప్రీమియం ఇలా.** పీఎంఎఫ్‌బీవై (ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన) పంటల బీమా పథకం కింద ప్రీమియం చెల్లించి బీమా చేసు కున్న ఐతులకు తుఫాన్, కరువు, అకాల వర్షాలు, దిగుబడి ఆధారిత ఇన్సూ రెన్స్ వర్తిస్తుంది. ఇందుకోసం రైతులు సాగుచేసిన పంటరకం విస్తీర్ణాన్ని బట్టి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. హాలహర్వి మండలంలోని రబీ సీజన్‌లో పప్పుశనగ, జొన్న, కంది తదితర పంటలు దాదాపు 15 వేల హెక్టార్లలో సాగు చేశారు.

**– ప్రీమియం చెల్లించే విధానం**

రైతులు పంటల బీమా చేయించుకునేందుకు పొలం పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖఖతా వివరాలు, రైతు సేవా కేంద్రం నుంచి పంట నమోదు పత్రం, ఫోన్ నంబర్ అందించాలి. దీంతో పాటు ప్రభుత్వం నిర్దేశిత ప్రీమియం చెల్లించాలి. గ్రామ సచివాలయంలో గానీ, మీసేవా కేంద్రంలోగానీ, పోస్టాఫీసులో గానీ బీమా చేయించుకోవచ్చు. పంటలబీమా చేయించుకోకుంటే ప్రకృతి వైఫరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం అందదని అధికారులు చెబుతున్నారు.

**– గత ప్రభుత్వ పాలనలో రైతుల ఖాతాల్లోకే పరిహారం....**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్నివిధాలుగా అండగా ఉండేది. విత్తనం సాగు చేసినప్పటి నుంచి పంట విక్రయం వరకు అంతా ప్రభుత్వమే చూసుకునేది. రైతులు కేవలం ఈ-క్రాప్ బుక్ చేస్తే చాలు పంటకు నష్టం జరిగితే సకాలంలో రైతుల ఖాతాల్లోకే ఇన్సూరెన్స్ డబ్బులు జమ చేసేది. అంతేగాకుండా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.3 వేల కోట్లు కేటాయించి ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయడం వల్ల రైతులకు భరోసా కల్పించింది.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేము

**: పొట్టి శ్రీరాములు వర్ధంతి సంధర్భంగా చిత్రపటానికి పూలమాల, నివాళులు.**

**కర్నూలు, డిసెంబర్ 15,**
**ప్రభాతవార్త :**

ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని , వారి ఆశయాలను , సేవలను స్ఫూర్తి గా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైనారని గుర్తు చేశారు. ఆయన త్యాగం ఎప్పటికీ తెలుగు ప్రజలు మరవరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, ఆర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి భావానికి ప్రతీక.. ధనుర్మాసం

- **పరమ పవిత్రం..నారాయణ నామ స్మరణం..**
- **విష్ణువుకు ప్రతీకరమైన మాసం..**
- **వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు..**
- **నేటి నుంచి ధనుర్మాసం ప్రారంభం..**
- **జనవరి 15 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు....**

కోసిగి, డిసెంబరు 15,
ప్రభాతవార్త:

"మార్గ శీర్షోహం..అంటే 'మాసాల్లో మార్గశీర్షం నేనే' అని భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడి ఉవాచ.. అంటే మార్గ శిర మాసానికి ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు.. నేటి నుంచి అన్ని వైష్ణవాలయాల్లోనూ, గృహాల్లోనూ ధనుర్మాస వేడుకలు ఆరంభమవుతున్నాయి.. ఈ నెల రోజుల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లాలో నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు"

"భక్తి భావానికి ప్రతీక ధనుర్మాసం.. మహా విష్ణువుకు ఎంతో ప్రీతికర మాసం కూడా.. అందుకే వైష్ణవులు పరమ పవిత్రంగా భావిస్తారు.. సోమవారం నుంచి ప్రారంభమై జనవరి 15న గోదాదేవి కళ్యాణోత్సవంతో ముగియనున్నది.. ఈ మాసంలో ముక్కోటి ఏకాదశితో పాటు మరిన్ని పర్వదినాలు రానున్నాయి.. తిరుప్పావై పఠించడంతో పాటు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం వైష్ణవ ఆలయాలు ముస్తాబవుతున్నాయి.. నేటి నుంచి జనవరి 15వ తేది వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు జిల్లాలో ఆలయ నిర్వహకులు సమాయత్త మవుతున్నారు.. అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి డిసెంబరు 23న రావడం, జనవరి 3న సమ్మాళా ర్ల పరమ పదోత్సవం, జనవరి 14న భోగి, గోదా కళ్యాణం అత్యంత వైభవంగా జరగనున్నాయి.. ప్రతి రోజు ఉదయం వేళల్లో తిరుప్పావై సేవ ఉంటుంది. ఈ నెల రోజుల పాటు విశేష అలంకారం, ప్రత్యేక ఆరాధనలు జరుగుతాయి..

ధనుర్మాసం విశిష్టత:

ధనుర్మాసం దేవతలకీ బ్రహ్మీ ముహూర్తం లాంటిది. కాలాన్ని కొలిచేందుకు మనకు అనేక కొలమానాల్లో చంద్రమాన, సౌరమానలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దాని ప్రకారం చాంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒకొ క రాశిని దాటడాన్ని సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఆయా రాశుల్లో సూర్యుడు సంచరించే కాలాన్ని సౌరమానం అంటారు. సూర్య భగవానుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనుస్సంక్రమణం, ధనుస్సులో సూర్యుడుండే కాలాన్ని ధనుర్మాసమని అంటారు. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించడాన్ని కర్కాటక సంక్రమాణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభవుతుంది. మకర రాశిలో సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని మకర సంక్రమాణం అంటారు.. ధనుర్మాసంలో సూర్య ఆరాధనే ప్రామాణికం కావడంతో సూర్యోదయానికి ముందే ఆరాధనలు, అర్చనలు పూర్తి చేస్తారు..కర్మయోగం, జ్ఞానయోగం, భక్తి యోగం, కార్తికేయుడు, కాలభైరవుడు, దత్తాత్రేయుడితో పాటు భగవద్గీత అవతరించింది కూడా ఈ మాసంలోనే కావడం విశేషం..మార్గశిర మాసం శ్రీకృష్ణతత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.. ఈ మాసంలోనే లక్ష్మిదేవిని, నారాయణుడిని తులసీ దళాలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.. ముఖ్యంగా ఈ నెల రోజులు ఇంటి ముందు ముగ్గులు వేయడయం సంప్రదాయం..

• వివరాలు 2లో

## ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు

**నంద్యాల, డిశంబరు 15,**
**ప్రభాతవార్తప్రతినిధి**

ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్తో కలిసి మంత్రి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో దేశ నాయకుల జయంతులు జరుపుకునే వారమని ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం అర్పించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కూడా నిర్వహించి ఘన నివాళులు

అర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దేశవ్యాప్తంగా భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం కృషి చేసిన వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మంత్రి తెలిపారు. పొట్టిశ్రీరాములును స్ఫూర్తిగా తీసుకుని స్వర్గీం యన్‌టిరామారావు ప్రతి ఒక్క కార్యక్రమానికి ముందు తెలుగు తెలుగు పదం చేర్చారన్నారు. మద్రాసు రాష్ట్రంలో విలీనమై వుండే తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కవాలని అమరన నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టిశ్రీరాములు సేవలును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు అయన అత్మార్పఫ ఫలితముగా కర్నూలు రాజదానిగా 1953 నవంబరు 1న అంధ్రరాష్ట్రం ఏర్పారచారని మంత్రి పేర్కొన్నారు జిల్లాకలెక్టరు జిజరాజకుమారి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అత్మార్పణ దినోత్సవంగా నిర్వహించాలని అదేశాలు జారీ చేసిందనిఈ మేరకు నంద్యాల పట్టణంలోఇన శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించుకున్నామన్నారు. జాతిపిత మహాత్మగాంధీ ప్రభావముతో సత్యం అహింస అనే అశయాల ప్రభావముతో స్వాతంత్రోద్యమంలో శ్రీపొట్టిశ్రీరాములు అనేక సంఘటనలు చురుగ్గా పాల్గొన్నారన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారఫభూతుడైన పొట్టిశ్రీరాములు త్యాగనిరతి వల్లనే అంధ్ర రాష్ట్రంల అవిర్భవించిందరని కలెక్టరు తెలిపారు. త్రత్యేక కఠోర నిరాహార దీక్ష చేసి 1952 డిశంబరు 15న పొట్టిశ్రీరాములు అత్మార్పణ చేశారన్నారు. అయన త్యాగనిరతి ఎన్నో రాష్ట్రాలకు అదర్శమై ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాఉటయ్యే అవకాశానికి నాంది పలికాయన్నారు.

## రమణీయం మార్లబండ ఆంజినేయ స్వామి రథోత్సవం..

**- జై హనుమా..జైజై హనుమా నామ స్మరణతో నిండిన సాయం సంధ్య..**

**నజ్జలగుడ్డం(కోసిగి), డిసెంబరు 26,**
**ప్రభాతవార్త**

నజ్జలగుడ్డంతో పాటు పక్క గ్రామాలకు ఇలవేల్పు అయిన మార్లబండ ఆంజినేయ స్వామి రథోత్సవం ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా, రమణీయంగా, కన్నుల పండువగా జరిగింది..సాయం సంధ్య వేళ దినకరుడు కొండల్లో కనుమరుగవుతుండగా ఆంజినేయస్వామి నామ స్మరణతో గ్రామ పొలిమేర పొలాలన్నీ మారుమ్రోగాయి.. ముందుగా సంప్రదాయం ప్రకారం దేవాలయపు మేటీలైన మాజీ సర్పంచ్ విశ్వనాథరెడ్డి, కురువ ముక్కరయ్యల ఇంటి నుండి పూర్ణకుంభం మేళతాళాలతో రాగా అర్చకులు ఆ కుంభాన్ని స్వీకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కుంభాలు గ్రామం నుండి రావడంతో వాటితో పాటు సత్యనారాయణరాజు దొర వంశస్తులు శ్రీనివాసులుదొర, మురళీకృష్ణంరాజు దొరలతో పాటు కూటమి నాయకులు మాధవరం రామకృష్ణ, రామిరెడ్డి, ముత్తారెడ్డి, తోవి రామకృష్ణ, కుంభాలతో పాటు స్వామి వారి ఆలయానికి వచ్చారు.. అనంతరం భక్తి శ్రద్దలతో ప్రజలు మార్లబండ ఆంజినేయ స్వామి వారి రథాన్ని ముందుకు లాగారు..వచ్చిన భక్తులు జయ జయ ధ్వనులు పలుకుచుండగా ఆనందోత్సవాల మధ్య భక్తులు అరటి పళ్లను రథంపైకి విసురుతూ 50 మీటర్ల వరకు రథంను లాగి తిరిగి యధాస్థానంలో రథాన్ని ఉంచారు..ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటీ పడ్డారు..ఈ రథోత్సవానికి సజ్జలగుడ్డం సర్పంచ్ తరువున కురువ మల్లయ్య, కూటమి నాయకులు మాధవరం రామకృష్ణ, కోసిగి మండల నాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డి, మాజీజెడ్‌పిటీసీ తోవి రామకృష్ణ, సజ్జలగుడ్డం గ్రామ నాయకులు ముక్కరయ్య, హనుమంతరెడ్డి, కురువ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రథోత్సవంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ నేతృత్వంలో ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు..

## అభివృద్ధికి నోచుకోని.. జలవనరులశాఖ కాలనీ

**: నేషనల్ హైవే రాకతో లక్షల నిధులు ప్రభుత్వ ఖజానలో జమ**
**: కరివేన సమీపంలోని ఎస్సార్‌బిసి కాలనీ అభివృద్ధి చేస్తే మరింత ఆదాయం**
**: శిథిలావ్యవస్థలో చేరుకున్న కాలనీ భవనాలు, అంతర్గత రోడ్లు, పైప్లులైన్లు**
**: మరమ్మతుల పనులకు ప్రభుత్వం అవకాశం కల్పించేనా**

**ఆత్మకూరు, డిసెంబర్15, ప్రభాతవార్త:**

శ్రీశైలం కుడి వడ్డు జలాశయం కోసం నిర్మాణం చేపట్టి దాదాపు 45 సంవత్సరాలు పూర్తి కావస్తున్న తరుణంలో శిథిలావ్యవస్థకు చేరుకున్న జలవనరులశాఖ ఉద్యోగుల నివాసాలు అని చెప్పవచ్చు. కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి విస్తీర్ణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గం నందికొట్కూరు నియోజకవర్గాల సరిహద్దులో అప్పటి ప్రభుత్వం ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన గ్రామ సమీపంలో ఎస్సార్‌బిసి కాలనీని ఏర్పాటు చేశారు. ఈ కాలనీ అభివృద్ధికి నిధులు లేక ఎక్కడా వేసిన గొంగలి అక్కడే ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం జాతీయ రహదారి విస్తీర్ణ పనులో భూములు ఇండ్లు నివాసాలు కోల్పోయిన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం రెవెన్యూశాఖ అధికారులు ఇచ్చిన జాబితా ప్రకారంగా నష్టపరిహారం చెల్లింపు చేసింది. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు ఎస్సార్‌బిసి కాలనీలో జాతీయ రహదారి కొంత భూమి పోవడంతో ప్రభుత్వ ఖజానలో దాదాపు రూ.26లక్షలు జమ అయిన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈకాలనీలో జలవనరులశాఖ కార్యాలయం, ఆర్‌టిఒ కార్యాలయంతో పాటు బానుకచర్ల హెడ్ రేగ్యులేటర్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు ఇక్కడా నివాసం ఉంటున్నారు. సరైన మౌళిక సదుపాయాలు లేక శిథిల్యావస్థకు చేరుకున్న భవనాలలో విష స్పరాలు, అంతర్గత రహదారులు వేసవి కాలం వచ్చిందంటే గుక్కెడు మంచినీరు దొరికే అవకాశం లేకుండా పోయిందని చెప్పవచు ,. ఎస్సార్‌బిసి కాలనీ జలవనరులశాఖ అధికారులు అభివృద్ధి చేస్తే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వివిద రంగాలలో పలువురు ప్రముఖులు వ్యాపార వేత్తలు ఈ భవనాలలో అద్దెకు ఉండే అవకాశం అధికంగా ఉంది. ప్రశాంతమైన వాతవరణం, ఆహ్లదకరమైన పకృతికి తిలకించే ప్రదేశం ఎస్సార్‌బిసి అని చెప్పవచ్చు. ఈ కాలనీని ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తే రాబోయో రోజులో ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. గత ప్రభుత్వంలో ఈ కాలనీలో కృష్ణ త్రిబునల్ రివర్లు ఆంద్రప్రదేశ్ బోర్డును ఏర్పాటు చేసే విదంగా అంచనాలు వేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. ఈ కాలనీని అభివృద్ధి చేస్తారా వదిలి వేస్తారా ఉద్యోగులకు ఉపయోగపడే విదంగా ఈ కాలనీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తారా అనే విషయం కోసం ఎదురు చూద్దాం.

# ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక..

**– గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు**

**ఆదోని అర్బన్,డిసెంబరు 15, ప్రభాతవార్త**

కర్నూలు జిల్లాలోని బనవాసి వద్దనున్న జవహర్ నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. గత 35ఏళ్ల నుండి నవోదయ విద్యాలయంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరు శని,ఆదివారాలు గ్రాండ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గతంలో విద్యాబుద్దులు నేర్పిన గురువులు రామకృష్ణయ్య(ప్రిన్సిపల్),చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, సరోజమ్మ,కె లక్ష్మినారాయణ రెడ్డి,ఎంఎల్‌విఆర్ ప్రసాద్,సుధాకర్ శర్మ,లక్ష్మణరావు,క్రిష్ణయ్య,సుభద్ర,బాపూజీతో పాటు మరికొంతమంది గురువులను శాలువా,పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సుజన్, ఉసేన్ భాషా, సతీష్,రమేష్ సాగర్, వినయ్‌కుమార్, మోహన్, ధనుంజయ,లక్ష్మణ్, చంద్ర మోహన్, యుఎం మహేష్,శశికాంత్‌లు మాట్లాడుతూ నవోదయ విద్యాలయం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు చదువుతున్న

పూర్వ విద్యార్థులందరు ఇలా ఒకే చోట అందరు కలిసి గురువులను సన్మానించుకోవడం మరియు మన విద్యార్థులకు ముున్ముందు మనమందరం అండగా ఉంటామనే ధైర్యం చెబుతూ ఈ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో నవోదయ స్కూల్‌లో చదివిన విద్యార్థులు మన సీనియర్లు, జూనియర్లు ఐపిఎస్,ఐఏఎస్ తదితర ఉద్యోగాలలో ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఏ సహాయం కావాలన్నా అందించడానికి మేమంతా ముందుంటామ న్నారు. పూర్వ

విద్యార్థులందరు ఒకేచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలా ప్రతి ఏడాదికి ఒకసారైనా కలుసుకుని మన నవోదయన్స్ అంటే ఎంత బలంగా ఉంటామో సమాజానికి చూపించాలన్నారు. ప్రస్తుత ప్రిన్సిపల్ పద్మావతమ్మ,వైస్ ప్రిన్సిపల్ కె చందిరన్,ఆలుమ్నీ ఇంచార్జ్ బసవరాజుల సహకారంతో ఇలా పూర్వ విద్యార్థులందరు ఒకే గూటికి చేరుకుని సంతోషంగా గడిపామన్నారు. అంతకుముందు స్వర్గస్తులైన ప్రిన్సిపల్ రెడ్డప్పకు గురువులు,పూర్వ విద్యార్థులు ఘన నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మధుసూదన్, శివప్రసాద్,నరేష్,రఘునాథ్,అన్వేష్,ప్రవళిక,రాధ,ఉమా మహేశ్వరి, ఎస్ రాజేష్, రఘునాథ్, పద్మ, క్రాంతినాయుడు, శివ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాలమల్లేశ్వరుడికి విశేష పూజలు

**హొళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త**

మండల పరిధిలోని దేవరగట్టులో ఎత్తైన కొండల్లో కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు స్వామి వారికి అభిషేకం,అర్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,ఆకుపూజ,మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. చిన్నారులు,మహిళలు,భక్తులు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ నిర్వాహకులు విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# వైకుంఠంను కలిసిన చిప్పగిరి బర్మే బ్రదర్స్..!

**చిప్పగిరి,డిసెంబరు 15,ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర టిడిపి కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,పారిశ్రామికవేత్త వైకుంఠం జ్యోతి దంపతులను ఆదివారం రాత్రి చిప్పగిరి గ్రామానికి చెందిన బర్మే బ్రదర్స్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. దీంతో చిప్పగిరిలో బోయ సామాజిక వాల్మీకి వర్గానికి చెందిన కుటుంబం వైకుంఠం చెంతకు చేరిందని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. చిప్పగిరిలో బర్మే కుటుంబం ఎక్కడ ఉంటే అక్కడ మెజార్టీ వచ్చిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిన్న జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో బర్మే లక్ష్మీనారాయణ టిసి మెంబర్‌గా ఏకగ్రీవమై వీరందరు కలిసి ఏరూరు చెరుకూరు ధనుంజయను ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ తరుణంలో డిసిసి ప్రెసిడెంట్ కోసం నాయకులు కర్ణాటక రాష్ట్రం బళ్లారి కేంద్రంగా పావులు కదుపుతుండగా,ఈ నేపథ్యంలో బర్మే లక్ష్మినారాయణ,బర్మే నరసింహులు తదితర బ్రదర్స్ వైకుంఠంలో కలవడం, రాజకీయ పరిణామాల్లో భాగంగా సంతరించుకుందని చిప్పగిరి మండల ప్రజలు పేర్కొంటున్నారు. వీరితో వైకుంఠం దంపతులు మాట్లాడుతూ తెదేపా అభివృద్ధి కోసం పనిచేయాలని వీరికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరికెర గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావానికి ప్రతీక.. ధనుర్మాసం

(మొదటి పేజీ తరువాయి ) :

ఈ మాసంలోనే హరిదాసు సంకీర్తనలు అందరిని అలరిస్తాయి..

**మహా విష్ణువుకు ప్రీతికరం:** మార్గశిర పౌర్ణమి తర్వాత పాడ్యమి నుంచి వైష్ణవులు ఈ వ్రతానికి కారం చుదుతారు..విష్ణుమూర్తికి ఎంతో ప్రతీకరమైన మాసం ధనుర్మాసం.. ధనుస్సంక్రమణ రోజున నదీ స్నానాలు పూజలు, జపాలు చేస్తే మంచిదన్నది భక్తుల విశ్వాసం.. సాక్షాత్తు భూదేవి అవతారమైన అండాళ్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై..ద్రవడ భాషలో 'తిరు' అనగా పవిత్రం అని, పావై అనగా వ్రతం అని అర్థం.. వేదాలు, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని హిందూ పురాణాల్లో పేర్కొన్నారు..

**నైవేద్యంగా:** ఈ మాసంలో శ్రీ మహావిష్ణువును మధుసూదనుడు పేరుతో పూజించి, మొదటి 15 రోజులు చక్కెర పొంగలి లేదా పులగం నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత 15 రోజులు దద్దోజనాన్ని నివేదిస్తారు. పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలు తమ ఇంటి ముందు ముగ్గులు, గొబ్బెమ్మలతో పూజ చేయడం వల్ల కోరుకున్న వరుడు లభిస్తాడని నమ్మకం..

**ఉత్తరద్వార దర్శన భాగ్యం:** పరమ పవిత్రమైన ధనుర్మాసంలో మరో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి.. ఈ రోజున అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది.. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి.. ముక్కోటి ఏకాదశి పర్వ దినాన ఉపవాసం ఉంటే మూడు కోట్ల ఏకాదశుల వ్రతం ఆచరించినంత ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం..

# రైతు సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**బేతంచెర్ల, డిసెంబర్15, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రైతులతోపాటు అన్ని వ్యవస్థలు చిన్నభిన్నమయ్యాయని రైతుల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎం పెండేకల్ గ్రామంలో రైతులతో

ఆదివారం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు. వాటన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం రైతుల పై ప్రత్యేక దృష్టి పెట్టిందని రైతులకు కావాల్సిన అన్ని రకాల మద్దతును ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రణాళికబద్ధంగా సమస్యలను పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. ఆయనతోపాటు వర్ధన్‌రెడ్డి, గ్రామ నాయకులు ఉన్నారు.

# గ్రాండ్ సెమి క్రిస్మస్‌లో కేక్‌కట్ చేసిన ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల, డిసెంబర్15, ప్రభాతవార్త:**

పట్టణంలోని దుర్గాపేట సమీపంలో గల హోసన్న ప్రార్థన మందిరం నందు ఆదివారం టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.కె.స్వామిదాసు, కార్యదర్శి మేకల నాగరాజు, ఫాస్టర్ సామేల్‌తో కలిసి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి కేక్‌ను కట్ చేశారు. అనంతరం క్రిస్టియన్ సోదరులతో ముచ్చటించడం జరిగింది. సెమి క్రిస్మస్ వేడుకల్లో జీసస్ క్రీస్తు యొక్క త్యాగాలను, బోధనలను ఫాస్టర్లు వివరించడం జరిగింది. అలాగే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాస్టర్లు ప్రసాద్, అధిక సంఖ్యలో క్రిస్టియన్ సోదరులు, టీడీపీ నాయకులు వర్ధన్‌రెడ్డి, యల్ల నాగయ్య, తిరుమలేష్ చౌదరి, చంద్రశేఖర్ చౌదరి, క్రిస్టియన్ సెల్ జిల్లా అధికార ప్రతినిధి పిడతల రూబెన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు నగర పాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. ప్రతి సోమవరం నగర పాలకలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో వచ్చేప్రజా సమస్యలను తనతో పాటు అధికారులు స్వయంగా పరిశీలించి జవాబుదారి తనంతో సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆర్జీలు, ఆధార్‌కార్డులు, నకలు తీసుకొచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం ఎన్నటికి మరువలేనిది

**– ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి**

**బేతంచెర్ల, డిసెంబర్15, ప్రభాతవార్త:** భారతదేశంలో భాష ప్రాతిపదికన రా ష్ట్రాల కోసం అందులోను ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం అవతరణ కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన ప్రాణత్యాగం ఎన్నటికి మరువలేనిదని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు మండల నాయకులు యల్ల నాగయ్య, భీమేశ్వరరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, ఇతర నాయకులతో కలిసి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం అమరజీవి పొట్టిశ్రీరాములు దాదాపు 56రోజులపాటు భాష ప్రాతిపదిక రాష్ట్రం కోసం అన్నపానీయాలు మానేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహానీయుడని కొనియాడారు. ఆయన ప్రాణత్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికి మరువలేనిదన్నారు. అలాగే స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం నందు ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ప్రతినిధులు అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య ప్రతినిధులు గుండా గోపాల్, రామ్మూర్తి, మోహన్‌రావు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**– బాగా చదువుకుని ఉన్నత శిఖరాలవైపు అడుగులు వేయాలి**

**– ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి**

**గడివేముల, డిసెంబర్15, ప్రభాతవార్త;** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలవైపు అడుగులు వేయాలని ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం రాత్రి మండలంలోని గడిగరేవుల గ్రామంలో ప్రజలకు యువత చెడు అలవాట్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించడం, గుట్కా, సిగరెట్లు కాల్చడం, అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం లాంటివి చేయరాదన్నారు. చదువుతో యువకులకు బంగారు భవిష్యత్ ఉందన్నారు. బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికలపై దృష్టి సారించాలన్నారు. పిల్లలు చెడు అలవాట్లు జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌లో వంటలు దారుణం

**– ఒకేచోట ఎస్సీ హాస్టల్స్ వన్ అండ్ టు – మెను ప్రకారం లేని వంటలు**

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** కర్నూలు టౌన్ మార్కెట్‌యార్డు దగ్గర ఇందిరాగాంధీ నగర్‌లో ఉన్న ఎస్సీ హాస్టళ్ల పరిస్థితి దారుణంగా ఉంది ఇక్కడి ఎస్సీ హాస్టళ్లు రెండు ఉండడం గమనార్హం. వార్డులు ఇద్దరు కానీ వంట మాత్రమే రెండు హాస్టళ్లకు కలిపి ఒకచోట వండడం, రెండు హాస్టల్స్‌లో వారు ఒకేచోట తినడం, పిల్లలకు సరిపడని తిండి చాల దారుణంగా ఉందని హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులు మొరపెట్టుకుంటున్నారు. ప్రధానంగా మెను ప్రకారం ఫుడ్ పెట్టడం లేదు, మెను ప్రకారం వండడం లేదు. వారంలో రోజు ఉదయం చిత్రాన్నం, పొంగలి తప్పితే ఎటువంటి టిఫిన్స్

పెట్ట కపోవడం పైగా చిత్రాన్నానికి ఎటువంటి చట్నీ ఉండదు. కారంపొడితో సర్దుకోవడం ఎదురు చెప్పలేక పిల్లలు కడుపునింపుకుంటున్నారు. ఇంకా వాటర్ సప్లయి కూడ సరిగా లేదు, డ్రింకింగ్ వాటర్ కూడ లేదు. కొన్ని సందర్భాల్లో మార్కెట్‌లోకి వెళ్లి తాగాల్సిన దుస్థితి తలెత్తుతుంది. ఇదిలా ఉండగా పిల్లలకు టాయిలెట్ వచ్చినప్పుడు వాటర్ దొరకని సందర్భంగా రాత్రిపూట పక్కనే ఉన్న మార్కెట్‌యార్డులోకి వెళ్లి పనిపూర్తిచేసుకుంటున్నారు. ముఖ్యంగా బియ్యంలో రాళ్లు ఉండడం, సరిగా కడగకపోవడం, పప్పు, సాంబారు చాల దారుణంగా ఉన్నట్లు పిల్లలు వాపోతున్నారు. ఉడికి ఊడకని చారు. పప్పులో నీళ్ళు తప్ప కనబడని కందిపప్పు, మెనులో ప్రతిరోజు గుడ్డు మెన్‌షన్ చేసి ఉంది. అయితే ఇక్కడ రెండు మూడు రోజులకోకసారి ఇవ్వడం జరుగుతుంది. ఇకపోతే పండ్లు ఊసేలేదు. ఏవరైనా ఇన్‌స్పెక్షన్‌కు వచ్చిన తరువాత ఒక రెండు మూడు రోజులు మెను ప్రకారం పెట్టడం, తదుపరి యదావిధగా కొనసాగించడం సర్వసాధారణమైన అంశం ఎందుకు ఈ వివక్షత మాపై ఎందుకు ఈ తక్కువ చూపు మాకు కడపునిండా భోజనం కూడ పెట్టకుండా మా కడుపు కొడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. గత్యంతరం లేక చదువుకునేందుకు వచ్చినందుకు మాపై చిన్నచూపు చుస్తున్నారని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నివిషయాల్లో కంటే ముఖ్యంగా నైట్ వాచ్‌మెన్ లేక చాల విద్దూరం ఏదైనా రాత్రిపూట జరిగితే భద్రత లేకుండా పోతుంది. హాస్టల్ ఒకటి మరియు రెండు కలిపి మొత్తం 171 మంది విద్యార్థులకు గాను వంట వండడం, ఒకే చోటు తినడం ఎంతవరకు సమంజసం ఈవిషయాన్ని ప్రభుత్వ అధికారులు ఎందు చర్యతీసుకోవడం లేదని విద్యార్థులు మొరపెట్టుకుంటున్నారు. ఇకనైనా మాపరిస్థితి గమనించి అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఆదోని,డిసెంబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగనాథనహళ్లి గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మాజీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ హాజరయ్యారు. అలాగే

నాగనాథనహళ్లి రవి ఆధ్వర్యంలో గుడిసె ఆది కృష్ణమ్మ చేతుల మీదుగా ఒంటరి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎస్ దేవదాస్, మూకప్ప,నాగరాజు,రవి,ప్రతాప్,సాదిక్ వలి,రాఘవరెడ్డి,భరత్,చిరంజీవి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మనకు ఆదర్శం

**కర్నూలు రూరల్, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** రాష్ట్ర ఐక్యత కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మనకు ఆదర్శం కావాలని జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి తెలిపారు. ఆదివారం కరూ ్నలు జిల్లా పరిషత్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో పొట్టి శ్రీరాములు 72వ

వర్ధంతిని జడ్పీ కార్యాలయ సిబ్బందితో సిఈవో నాసర రెడ్డి నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందరర్భంగా ఆయన మాట్లాడుతూ పొటి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఏవోలు జితేంద్ర, మురళీమోహన్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాశయానికి తగ్గిన వరద ప్రవాహం

**హోలహర్వి, డిసెంబర్15, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోందని డ్యాం అధికారులు ఆదివారం తెలిపారు. శనివారం 19,858 క్యూసెక్కుల నీరు చేరిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 8961 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. జలాశయం నుంచి వివిధ కాలువలకు 15,290 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు.

# మీనాక్షినాయుడును కలిసిన సాగునీటి సంఘం చైర్మన్లు,వైస్ చైర్మన్లు

**ఆదోని,డిసెంబరు 14,ప్రభాతవార్త**

గత రెండ్రోజుల క్రితం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించిన చైర్మన్లు,వైస్ చైర్మన్లు ఆదివారం టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,

సీనియర్ నాయకులు ఉమాపతినాయు డులను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. టిడిపి తరుపున గెలిచిన సంతెకూడ్లూరు,ఢణాపురం, నాగనాథనహళ్లి,ఇస్వి గ్రామాల నాయకులు సంబరాలు చేసుకుంటూ మీనాక్షినాయుడు స్వగృహానికి చేరుకుని అక్కడ మీనాక్షినాయుడుకు స్వీట్లు తినిపించి సన్మానించి సంబరాలు జరుపుకున్నారు.

# సింగిల్‌విండో అధ్యక్షుడు హనుమంతరెడ్డి మృతి

**:– బివి మోహన్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా గుర్తింపు**

**:– మండలంలో అనేక పదవులు చేపట్టి ప్రజాసేవకు అంకితం**

**పెద్దకడుబూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండల టిడిపి సీనియర్ నాయకుడు,సింగిల్‌విండో అధ్యక్షుడు బాపురం హనుమంతరెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. పెద్దకడుబూరు మండలానికి రాజకీయ ధురందరుడుగా గుర్తింపు పొందారు. గతంలో మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి సారథ్యంలో ఆయన ముఖ్య అనుచరుడుగా రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగి అనేక ఉన్నతమైన పదవులు చేపట్టారు. గతంలో పెద్దకడుబూరు ఎంపిపిగా,జడ్‌పిటిసిగా పనిచేసి ఆయన రాజకీయ జీవితంలో అనేక పదవులు చేపట్టి ప్రజాసేవకు అంకితం అయ్యారు. ఏ నాయకుడు పెద్దకడుబూరుకు వచ్చినా మొదటగా గుర్తొచ్చేది బాపురం హనుమంతరెడ్డి అనేరీతిలో రాజకీయం చేశారు. వివాదాలకు దూరంగా ప్రజలు ఏ పనిమీద వచ్చినా వారితో సన్నిహితంగా మాట్లాడి వారి సమస్యల కోసం కృషి చేసేవారు. మరీ ముఖ్యంగా ఇటీవల ఆయన సతీమణి,ఆయన చిన్నకుమారుడు అనారోగ్యంతో మృతిచెందారు. వరుసగా కుటుంబంలో ముగ్గురు చనిపోవడంతో హనుమంతరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మృతికి పలువురు పార్టీలకు అతీతంగా సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**దేవనకొండ,డిసెంబరు 15,ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సిఐ వంశీనాథ్ అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పేకాట,మట్కా,నాటుసారా,కర్ణాటక మద్యం వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాలలో ప్రజలు గొడవలకు,ఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు.

# వక్ఫ్‌బోర్డు బిల్లును నిలిపివేసే వరకు ఉద్యమం ఆగదు

**చాగలమర్రి, డిసెంబర్ 15, ప్రభాతవార్తః**

కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ముస్లీం మైనార్టీ సంస్థలైన వక్ఫ్‌బోర్డు ఆధీనంలో వున్న సుమారు 90 వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నంలో భాగంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు బిల్లును నిలిపివేసే వరకు ఉద్యమం ఆగదని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌బాషా పేర్కొన్నారు. కడప పట్టణంలోని అజాద్‌నగర్ మైదానంలో ఆదివారం నిర్వహిస్తున్న జమాయతే -ఉల్మా హిందూ సంస్థ చీఫ్ మౌలాన అర్షద్ మదని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు చాగలమర్రి నుండి 500 కార్లు, 22 లారీలు, 18 బస్సుల్లో సుమారు 5 వేల మంది ముస్లీం సోదరులు తరలివెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం దేశాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని గాలికివదలి, కులాల, మతాల మధ్య చిచ్చురేపి దేశ ఐక్యతను సమగ్రత్తను మంటగలుపుతున్నారని విమర్శించారు. దేశంలో ముస్లీం మైనార్టీలకుచెందిన వక్ఫ్‌బోర్డు ఆదినంలో ఉన్న స్థలాలను లాక్కుకోవడానికి ప్రధాని నరేంద్రమోడీ కుట్రపన్నుతున్నారన్నారు. ఈకు ట్రలో భాగంగా వక్ఫ్‌ఆస్తులను ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకోవానికి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రభుత్వ ప్రయత్నం విచ్ఛిన్నం చేసి వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడుకోవడానికి అవిశ్రాంతంగా పార్టీలకతీతంగా ముస్లీం సోదరులందరు పోరాటం చేస్తామనా ్నరు. ఈబిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టె నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అందులో భాగంగా జమాయత్ ఉల్మా హిందూ ముస్లీం లా పర్సనల్ బోర్డు ఆధ్వర్యంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దేశంలో ఇప్పటివరకు ఢిల్లీ, పాట్న, బెంగుళూరు తరువాత కడప పట్టణంలో ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారన్నారు. ఈసభకు ఇతర రాష్ట్రాల నుండి జమాయిత్ ఉల్మా హిందూ ముస్లీం లా పర్సనల్ బోర్డు తరుపున ముస్లీం ప్రముఖులు, మత పెద్దలు పెద్ద ఎత్తున హారవుతున్నట్లు తెలిపారు. ఈబహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది హాజరవుతున్నట్లు జమాయిత్ ఉల్మా హిందూ ఆళ్లగడ్డ తాలూక ఇంచార్జీ మౌలాన కతీబ్ అబ్దుల్ మజీద్ ఆరీఫ్ తెలిపారు.

# తెలుగుదేశం పార్టీతో రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి

**– ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**వెలుగోడు, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి తెలుగు దేశం పార్టీకే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు డా.జాకీర్ వుసేన్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాలతో గండిపేట, సిపి

నగర్ కాలనీలకు సంబంధించిన 19వ వార్డులో డా.జాకీర్ వుసేన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా డా.జాకీర్ వుసేన్ మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలో అన్నివార్డుల్లో రికార్డుస్థాయిలో టిడిపి సభ్యత్వాలు నమోదు అవుతున్నాయన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్నవారికి ప్రమాద భీమాతో పాటు పలు రకాల లబ్ధి ఉంటుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందన్నారు. యువతకు ఉపాధికోసం యువ నాయకుడు నారా లోకేష్‌తో పాటు చంద్రబాబు పారిశ్రామిక వేత్తలను రాష్ట్రానికి ఆహ్వాని

# గ్రామాలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం,అధికారులు విఫలం

**హోళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సమ్మతగేరి వద్దనున్న చెరువు నుంచి దాదాపుగా ఎల్లార్తి, చిన్నహ్యాట, బిజిహళ్లి, పెద్దహ్యాట, కోగిలతోట, సమ్మతగేరి, మూగమా నుగుంది గ్రామాలకు తాగునీరు అందిం చడంలో కూటమి ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమ్మతగేరి చెరువు నుండి ఎల్లార్తి వాటర్ స్కీం కింద దాదాపు 6గ్రామాలకు నీరు అందుతున్నాయని అయితే గత 12నెలల నుండి నీరు వదిలే కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో ఆ కార్మికులు నీరు వదలడం లేదని దీంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గత రెండ్రోజుల క్రితం తాగునీటి కోసం ట్యాంకర్ల ద్వారా పూర్తిగా కలుషితమైన,తాగడానికి పనికిరాని నీరు సరఫరా చేయడం జరిగిందని ఈ నీటిని ఎలా తాగాలని అధికారులను ప్రశ్నించారు. కలుషితమైన నీరు తాగలేక దాదాపు 6కి.మీల దూరం నుంచి తాగునీటిని తెచ్చుకునే దుస్థితి ఏర్పడిందని వాపోయారు. ఎద్దులబండ్లు లేని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఒకటి లేదా రెండు నెలల జీతాలు లేకపోతే పనులు చేయగలమని ఏడాది దాటినా జీతాలు ఇవ్వలేదని తమ కుటుంబ పోషణ భారమైందని కార్మికులకు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కాలయాపన చేసి సమయం వృధా చేస్తున్నారు తప్ప తమకు జీతాలు ఇవ్వడం లేదని కావున మేము కూడా పనులు మానుకుని ఉన్నామని తెలియజేశారు. ఇప్పటికైనా 6గ్రామాల ప్రజల నీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు కార్మికులకు వేతనాలు చెల్లించి నీరు సరఫరా అయ్యేవిధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేనియడల 6గ్రామాల ప్రజలు పెద్దఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** అమర జీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర ్భంగా ఆదివారం అపోపా ఆళ్లగడ్డ సేవా సంస్థ ఆధ్వర్యంలో అపోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆళ్లగడ్డ అపోపా కన్వీనర్ ప్రభాకర్, ఆళ్లగడ్డ అపోపా కార్యదర్శి గోవిందరాజులు, వ్యవస్థాపకులు డా.సుబ్రమణ్యం, అపుస్మా ఆళ్లగడ్డ డివిజన్ అధ్యక్షులు అమీర్ బాషా, కె శ్రీనివాసులు, రాంప్రసాద్, ప్రవీణ్‌కుమార్, డి కృష్ణ మూర్తి, వంకదారి రాజా, భరత్, వినయ్‌కుమార్‌లు పట్టణంలోని ఆమరవీజి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్నవారికి అల్పాహారం పంచిపెట్టారు. ఈసందర ్భంగా వక్తలు ప్రసంగిస్తు ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుడు, తెలుగుజాతి చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన తెలుగువారి కోసం తెలుగు జాతికోసం చేసిన త్యాగం భావితరాలకు మార్గదర్శకమని తెలిపారు.

## చిరస్మరణీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు

**నంద్యాల హాస్పటల్ 15,ప్రాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాఉరుషుడు పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు చిరస్మరణీయుడని జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నందమూరి నగర్ నందు నేతాజీ సుబాస్ చంద్రబోస్ అవాసియ విద్యాలయంలో పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు భాషాయ్రుక్త రాష్ట్రాల ఏర్పాఉకు కారణభూతుడై ఆయన అమరజీవిగా తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిపోయాడన్నారు. మహాత్మాగాంధ భోధించిన సత్యం, అహింస, హారిజనోద్దరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసతిగృహా నిర్వాహకుడు జి.సుబ్బరాయుడు, వై.రాజేశ్వరమ్మ, వార్డెన్ నాగలక్ష్మి, సిబ్బంది సౌజన్య, లక్ష్మీదేవి, రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం మరులేనిది

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** కర్నూలు ఎంపీడిఓ ఆఫీసులో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి ఎంపీడిఓ నాగశేషాచలరెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసుకున్న గొప్ప మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన ఆశయాలను సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరుడయ్యారని గుర్తుచేశారు. ఆయన త్యాగం ఎప్పటికి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈకార్యక్రమంలో జి నాగేష్, ఈవోఆర్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## రగులుతున్న రామళ్లకోట. తెదేపాలో భగ్గుమన్న వర్గవిభేదాలు

**--ఎన్నికల సమయంలో మొదలైన రగడ..**
**--సిసిరోడ్డు నిర్మాణపనులతో విభేదాలు బహిర్గత మయ్యాయి..**
**--తెదేపాకు చెందిన ఒక వర్గం నాయకునిపై,కుటుంబసభ్యులపై భౌతికదాడులు..**

**వెల్దుర్తి,డిసెంబర్15,ప్రభాతవార్త:** మండలంలోని రామళ్లకోట గ్రామంలో తెదేపాకు చెందిన రెండు వర్గాల నాయకుల మధ్యలో శాసనసభ ఎన్నికల సమయంలో తలెత్తిన వర్గ విభేదాలు గత రెండు రోజులుగా జరిగిన సంఘటనలతో భగ్గుమని రగులుకుంటుంది.ఈనెల12న గ్రామంలోని దిగువపేటలో సిసిరోడ్డు నిర్మాణ పనులకు తెదేపా నాయకులు శశికళాధరప్ప,మరికొంతమంది నాయకులు, గ్రామసర్పంచ్, ఎంపిటిసితో కలిసి భూమి పూజ చేశారు.అయితే సిసి రోడ్డుపనులు జరిగాయి.శనివారం ఉదయం నాటికి సిసి రోడ్డు పాడైపోయింది.బైక్‌లు,మనుషులు తిరిగినట్లుగా అక్కడ ఆనవాలు ఉన్నాయి.అదేవిధంగా కొందరు శశిపై కొందరు దాడికి దిగారు.విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై అశోక్ గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.అంతా సద్దుమణిగింది అనేలోపే రాత్రి శశి భార్యపై దాడి జరిగింది.దీంతో శశి తన భార్య,కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చి ఎస్సై లేకపోవడంతో వెనుతిరిగారు.తిరిగి రామళ్లకోట గ్రామానికి చేరుకొని వీరభద్రస్వామి ఆలయం ఎదుట రోడ్డుపై శశి తన కుటుంబసభ్యులు,దిగువపేటకు చెందిన మహిళలు,ప్రజలతో రోడ్డుపై బైఠాయించి తమపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసను దిగారు.ఏఎస్సై,హెడ్‌కానిస్టేబుల్,పోలీసులు రంగప్రవేశం చేసి సర్దిచెప్పి నిరసనను విరమింపచేశారు.అయితే మహిళలు,శశి కుటుంబసభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబంపై వరుస దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళలకు రక్షణ కల్పించాలని వారు విన్నవించుకున్నారు.ఈ విషయంపై వెల్దుర్తి ఎస్సై అశోక్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గొడవలు జరుగకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు.

## ముస్లింల బహిరంగ సభకు తరలివెళ్లిన ముస్లిం సోదరులు

**పత్తికొండ,డిసెంబరు 15,ప్రభాతవార్త:** కడపలో జయరాజ్ గార్డెన్ దగ్గర జరుగుతున్న ముస్లింల బహిరంగ సభకు ముస్లిం సోదరులు ఆదివారం ఉదయం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ఇబ్రహీం, బోకారి, కపిల్,భాషలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ జాతీయ ఐక్యత కోసం దేశ ప్రజల సమానత్వం కోసం దేశ అభివృద్ధి కోసం ముస్లిం సోదరులందరు ఏకమై రాజ్యాంగ పరిరక్షణను కాపాడుకుని,ముస్లిం హక్కులను సాధించుకుందామన్నారు.

## పంటలకు సకాంలో సాగునీరు అందేలా కృషి చేస్తాం

**హాలహర్వి, డిసెంబర్15, ప్రభాతవార్త:** రైతులు సాగుచేసిన పంటలకు సకాలంలో సాగునీరు అందేలా కృషి చేస్తామని గూళ్యం ఎల్ఎల్సీ కాలువ డిస్టిబ్యూటర్ సాగునీటి సంగం అధ్యక్షులు పూజారి మల్లన్న అన్నారు. సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పూజారి మల్లన్నను రైతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎల్ఎల్సీ కాలువ కింద ఉండే డిస్ట్రిబ్యూటర్‌లకు మరమ్మతులు చేయించి పంట పొలాలకు సకాలంలో సాగునీరు అందిస్తా మన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దీపీ గాదిలింగప్ప, మాజీ ఎంపీపీ గాదిలింగప్ప, నీలాధర్, మూర్తి, కురువ యల్లప్ప, రాజా, లింగమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## భాష సంయుక్త రాష్ట్రాల మార్గ నిర్దేశకుడు పొట్టి శ్రీరాములు

**పత్తికొండ,డిసెంబరు 15,ప్రభాతవార్త :** భాష సంయుక్త రాష్ట్రాల మార్గ నిర్దేశకుడు పొట్టి శ్రీరాములు అని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం భ్రమరాంబ మాట్లాడుతూ బ్రిటీష్ వారి హయాంలో రెండుసార్లు స్వాతంత్యం వచ్చిన తర్వాత రెండుసార్లు నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు ఐదవ నిరాహార దీక్షను తెలుగు రాష్ట్రం కోసం చేస్తూ 1952 డిసెంబరు 15న ఆత్మార్పణమయ్యారన్నారు. ఆయన త్యాగాన్ని తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని తెలియజేశారు. పొట్టి శ్రీరాములు చేసిన 58రోజుల నిరాహార దీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం 1953అక్టోబరు 1న ఏర్పడిందన్నారు. అనంతరం పిల్లలకు పొట్టి శ్రీరాములు గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి,రజనీ, చాముండేశ్వరి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామాంజినేయ స్వామి కళశ ప్రతిష్ట

**కోడుమూరు,డిసెంబర్ 15, ప్రభాతవార్తః** స్థానిక శ్రీ వల్లెలాంబ దేవి సన్నిధిలో ఆదివారం ఆలయ కమిటి అధ్యక్షుడు బి. రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజినేయ స్వామి కళశ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా కోడుమూరు వైకాపా సమన్వయ కర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమాలు పురోహితులు వేదమంత్రోచ్ఛారణలో హోమములతో ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందు కు పట్టణ ప్రజలు భారీగా తరలొచ్చి ప్రతిష్ట కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆలయ కమిటి నిర్వాహకులు ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళ్లు

**వెలుగోడు, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** తెలుగు రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను త్యాగం చేసి అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర ్భంగా స్థానిక ప్రధానసెంటర్‌లో ఆయన విగ్రహానికి తెదేపా, జనసేన, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అదేవిధంగా ఎంపీడిఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీపీ లాలం రమేష్, ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి, ఏవో నరసింహారెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ నాడు అమరజీవి త్యాగఫలితమే మన తెలుగు రాష్ట్రాల ఏర్పాటు అన్నారు. అటువంటి మహానీయున్ని స్మరించుకోవడం తెలుగు రాష్ట్ర ప్రజల ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. దేశం కోసం రాష్ట్రం కోసం తమ ప్రాణాలను ఫనంగా పెట్టి సాధించిన మహనీయుల చరిత్రలను నేటి సమాజంలో చిన్నారులకు, విద్యార్థులకు తెలియజేసి వారి మార్గాలలో నడవడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు ఖలీల్లా ఖాన్, ఆర్యవైశ్యులు రాము, సంజీవరాయ ప్రసాద్, నాగేళ్ళ సుబ్రమణ్యం, ప్రసాద్, జనసేన నాయకులు షాలు బాష తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల ఉప కులలావర్గాకరణ కోసం ఏకసభ్యకమీషన్ ఏర్పాటు

**నంద్యాల, డిశంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి :** బారత అత్యున్నత న్యాయస్థానము (పంజాబ్‌రాష్ట్రం, ఇతరులు దేవిందర్ సింగ్,ఇతరులు సివిల్ అప్పీల నెంబరు 2317అఫ్ 2011)తేది 1-8-2024 వెలువరించి తీర్పు ననుసరించి ఏపి ప్రభుత్వం షెడ్యూల కులాలలోని ఉప వర్గీకరణపై విచారణ చేయడానికి ఏక సభ్యకమీషన్‌ను ఏర్పాటు చేసిందని నంద్యాల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి తెలిపారు. ఈకమీషన్ విచారించడానాకి రంజన్‌మిశ్రా ఐఏయస్(రిటైర్డ్) నేతృత్వంలో ఏక సభ్య కమీషన్ నియమించారని చెప్పారు. ఈకమీషన్ కార్యాలయలం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం మొదటి అంతస్తు కోనేరు లక్ష్యయ్య వీదిల మొఘల్రాజపురము విజయవాడ 520010 ఎన్టిఆర్ జిల్లా ఏపి నందఉ ఏర్పాటు చేయబడిందని అమె చెప్పారు. ఎస్సి ఉప వర్గీకరణపై విచారణ చేయటానికి రాష్ట్ర పిర్యాదులు వినతులు ఇచ్చేందుకు అవకాశము కల్పించారని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశాల మేరకు అమె తెలిపారు.

## పెద్దవంక చెరువు చైర్మన్‌గా హరిజన ముసలయ్య

**హోళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త :** పెద్దవంక చెరువు చైర్మన్‌గా హరిజన ముసలయ్య,వైస్ చైర్మన్‌గా పెద్దగోనెహాల్ పెద్దలక్ష్యయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రవివర్మ తెలిపారు. మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలోని పెద్దవంక చెరువు చైర్మన్‌గా ముసలయ్య,వైస్ చైర్మన్‌గా పెద్ద లక్ష్యయ్యలు ఎన్నిక కావడంతో పలువురు టిడిపి నాయకులు అయ్యాళ్ళప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి,గుబ్బళ్లి లక్ష్మయ్య, ఈరన్న,పక్కీరప్ప,విరుపాక్షి,నరసప్ప, బిజెపి నాయకులు కాడప్ప, ఆంజనేయ, జనసేన నాయకులు శీను,రఫిక్ భాషా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్దుర్తిలో అమరజీవి పొట్టిశ్రీరాములు 72వ వర్ధంతి

**వెల్దుర్తి, డిసెంబర్15,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలో ఆదివారం అమరజీవి పొట్టిశ్రీరాములు 72వ వర్ధంతిని ఆర్యవైశ్యసంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్‌బాజార్‌లో ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆదివారం వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆంధ్రరాష్ట్ర అవతరణకై అమరుడైన పొట్టిశ్రీరాములు తా ్యాగాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రజలు మరువకూడదన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మవారిశాల అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏ.క్రిష్ణకిరణ్ ,ఆర్యవైశ్యసంఘం నాయకులు ఒంగోలుసాయి,వేముల శేషు, చాటకొండ కార్తీక్‌కుమార్, ప్రసాద్, జ్ఞానేశ్వరయ్య,శ్రీకాంత్ అభినవ్,చిన్నిశ్రీనివాసులు, కాంతు,రాజేష్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**కొలిమిగుండ్ల, డిసెంబర్15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున ఓ వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కొలిమిగుండ్ల జమ్మలమడుగు క్రాసింగ్‌లో గాలి మిషన్ నిర్వహిస్తు గత కొద్ది కాలంగా జీవనోపాధి పొందుతున్న అందె సత్యనారాయణ(40) గుండెపోటుతో మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలియజేశారు. సత్యనారాయణ మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పిల్లలకు పెద్ద దిక్కు లేకుండా పోవడంచేత కుటుంబ సభ్యులు లబోదిబోమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉన్నారు.

## జుర్రేరు వంతెనను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్15, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక పొట్టిశ్రీరాములు సర్కిల్ సమీపంలో గల జుర్రేరువాగు పై ఉన్న వంతెన మరమ్మతు పనులు పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ మేరకు పట్టణంలోని పాతబస్టాండ్ ప్రధాన కూడలి వద్ద గల జుర్రేరువాగు పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు మరమ్మతు పనులను గత కొద్దిరోజులుగా చేపట్టడం జరిగింది. ఆ పనులు పూర్తయిన నేపథ్యంలో జుర్రేరు వంతెనను మరోమారు మంత్రి పరిశీలించారు. అలాగే ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని వంతెన మరమ్మతు పనులు వేగవంతం చేయాలని గతంలో పలుమార్లు మంత్రి అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. కావునా సంబంధిత అధికారులు వంతెన మరమ్మతు పనులు మరింత వేగవంతం చేసి పూర్తిచేశారు. అయితే నేడు వంతెన మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తయ్యాయని బనగానపల్లె పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జుర్రేరు శుద్దీకరణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ : ఆదివారం బనగానపల్లె పట్టణంలోని జుర్రేరువాగు శుద్దీకరణ కొరకు చేపట్టిన పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు బనగానపల్లె పట్టణంలో పారిశుద్ధ్యమే లక్ష్యంగా, ప్లాస్టిక్‌రహిత బనగానపల్లెగా పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవలే జుర్రేరువాగు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగంగానే జుర్రేరువాగు పరిసర ప్రాంతాలను మంత్రి పరిశీలించి వాగు ప్రక్షాళనకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## 19న జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఆదోనిలీగల్, డిశంబర్15, ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదీన విజయవాడలో జరిగే ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ 6వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ఎంసీహెచ్ ఆస్పత్రుల్లో పనిచేస్తు న్న శానిటేషన్ కార్మికులు, సెక్యూరిటీ కార్మికులను కలిసి మహాసభల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆస్పత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మాదిరిగానే రూ.6 వేలు మెడికల్ అలవెన్స్ ఇస్తామని నమ్మించి, కార్మికులకు ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వమైనా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న శనిటేషన్, సెక్యూరిటీ, పేస్ట్ కంట్రోల్ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి పారిశుద్ధ్య కార్మికులకు సరైన పనిముూట్లు యూనిఫాంలు ఇవ్వాలన్నారు. వారాంతపు విశ్రాంతి సెలవుతోపాటు పండగ, జాతీయ సెలవులు ఇవ్వాలని, ఇప్పటికే పనిచేస్తున్న కార్మికులందరినీ ఆప్కాస్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి బి.వెంకన్న, వై.టి.భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, డిసెంబర్15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో ఆదివారం రోడ్డుకు అడ్డంగా మోటర్ సైకిల్ పెట్టినాడు అనే ఉద్దేశ్యంతో మోటర్ సైకిల్‌ను తీయమన్నందుకు నందిపాడు గ్రామానికి చెందిన జింకల మధు అనే వ్యక్తిని చంద్రమోహన్, రమణయ్య, శేఖర్ అనే ముగ్గురు వ్యక్తులు రాయితో కొట్టి గాయపరిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రమోహన్, రమణయ్య, శేఖర్‌ల పై కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు తెలియజేశారు.

## మెరుగైన విద్య వైద్యం, ఉపాధి కోసం పోరాటాలకు సిద్ధం కండి

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 15, ప్రభాతవార్తః** రాష్ట్రంలో యువతకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి హక్కుల కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని మాజీ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిఎంఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ కర్నూలు నగర మహాసభ జరిగింది.ఈసందర ్భంగా ఏఐవైఎఫ్ పతాకాన్ని మాజీ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తు యువతను తప్పుదోవ పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చిన నేటికి 11 సంవత ్సరాలు అయినా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బిఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్, బొగ్గు గనులు, ఎయిర్‌పోర్టులు అంబాని ఉద్యోగాలు కూడ ఊడగొడుతున్నారని విమర్శించారు. అనంతరం ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్ల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి ప్రకటించారు. నగర అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా రవి, వీరయ్య, ఆశోక్, కళాఖర్, కార్యదర్శిగా భీసన్న, సహాయ కార్యదర్శులుగా చంటి, రాజశేఖర్, బాబయ్య, శ్రీకాంత్, అఖీల్‌తో పాటు మరో 30 మందిని నగర తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శిగా ఎస్.ఎం.బాషా

**కోడుమూరు,డిసెంబర్ 15, ప్రభాతవార్తః** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శిగా ఎస్.ఎం.బాషా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శి ఎం.ఎ.ఖాదర్ బాషా ఇటీవల ఆదోని మార్కెట్ యార్డుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎస్.ఎం.బాషా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.బాషా మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.


**KURNOOL MUNICIPAL CORPORATION**
**e-Procurement Notice**

**Tender Notice No.16-1 to 16-5/General Funds /EE&SE /Knl/24-25, dt.13-12-2024 (7 days short tender) & Tender Notice No.16-6 to 16-18/General Funds/EE&SE/Knl/24-25, dt.13-12-2024 & Tender Notice No.1-1/NCAP Funds /EE&SE/Knl/24-25, dt.13-12-2024**

| Name of the Scheme | General Funds (7 days short tender) | General Funds/NCAP Funds |
|---|---|---|
| No of works | 05 | 13/01 |
| Bid document download starting date | 16/12/2024 at 5:30 P.M | 17/12/2024 at 5:30 P.M |
| Bid document download end date | 23/12/2024 at 4:00 P.M | 04/01/2025 at 4:00 P.M |
| Last Date & Time for receipt of Bids | 23/12/2024 

# ప్రాజెక్టు చైర్మన్ల ఎన్నిక కోసం పోటీ పడుతున్న నీటి సంఘం అధ్యక్షులు

**గత దశాబ్ద కాలంగా నిల్చి పోయిన సాగు నీటి సంఘాల ఎన్నికలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం తిరిగి నిర్వహించడంతో సాగు నీటి సంఘాల కమిటీల పాలన తెరపైకి వచ్చింది. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఎక్కడా కూడా నామ మాత్రంగా కూడా పోటీ ఇవ్వక పోవడం శోచనీయం. ఈ ఎన్నికల్లో ప్రత్యక్ష పార్టీ పోటీ ఇవ్వలేక పోవడంతో అంతటా కూటమి పార్టీ హవ్వా కొనసాగిందనే చెప్పాలి. కోడుమూరు పరిధిలో ఉన్న అన్ని నీటి సంఘాల అధ్యక్ష స్థానాలను దక్కించుకోడంతో ఇక నేతల దృష్టి అంతా ప్రాజెక్టు చైర్మన్ ఎంపికపై కేంద్రీకరిస్తున్నారు. ఈ ఎంపిక కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదిన నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.**

**కోడుమూరు,డిసెంబర్ 15, ప్రభాతవార్త ఃఃః